JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి I బుధవారం 31-12-2025
Medchal - Malkajgiri I Wednesday 31-12-2025
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
Follow: jayabherinews
సంపుటి : 02 I సంచిక : 215
పేజీలు : 8 I వెల : 5
Vol. 02 I Issue 215 I Pages : 8 I ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com


## పుతిన్ ఇంటిపైదాడి.. మోడీ ఆందోళన



జయభేరి, న్యూఢిల్లీ, డిసెంబర్ 30 :

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నివాసం లక్ష్యంగా జరిగిన డ్రోన్ దాడుల పట్ల భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. ప్రస్తుతం జరుగుతున్న దౌత్యపరమైన చర్చలే యుద్ధాన్ని ముగించి, శాంతిని స్థాపించడానికి సరైన మార్గమని స్పష్టం చేశారు. పుతిన్ నివాసంపై దాడి జరిగిందన్న వార్తలు తనను కలచివేశాయని, ఇలాంటి సమయంలో శాంతి చర్చల ప్రక్రియకు విఘాతం కలిగించేలా ఏ పక్షం కూడా వ్యవహరించకూడదని మోదీ సూచించారు. అందరూ చర్చలపైనే దృష్టి సారించాలని ఆయన కోరారు.రాత్రి వేళ, పుతిన్ ఉంటున్న నొవొగొరోడ్ ప్రాంతంపై ఉక్రెయిన్ 91

...మిగతాది 2 లో

## బంగ్లామాజీ ప్రధాని కన్నుమూత



జయభేరి, న్యూఢిల్లీ, డిసెంబర్ 30:

బంగ్లాదేశ్ రాజకీయాల్లో అతిముఖ్యమైన నేతగా భావించే మాజీ ప్రధానమంత్రి, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (BNP) అధ్యక్షురాలు ఖలీదా జియా కన్నుమూశారు. ఆమె వయసు 80 ఏళ్లు. ఆమె ఢాకాలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో తుది శ్వాస విడిచారు. చాలా కాలం పాటు దేశ రాజకీయాలకు దిశానిర్దేశం చేసిన ఖలీదా జియా బంగ్లాదేశ్ తొలి మహిళా ప్రధానమంత్రిగా గౌరవం పొందారు.ఖలీదా జియా 1945లో జలంధర్ (ప్రస్తుతం భారతదేశం)లో జన్మించారు. 1959లో ఆమె వివాహం చేసుకున్న జియా ఉర్ రెహమాన్, తరువాత బంగ్లాదేశ్ అధ్యక్షులయ్యారు. 1981లో

...మిగతాది 2 లో




## ఆపరేషన్ చబూతర్!
### పక్కా వ్యూహాలతో ఆకతాయిలకు చెక్!

- హద్దులు దాటిన ఆకతాయిల వెకిలి చేష్టలకు చెక్
- ఈ ఆపరేషన్ చబూతర్ లక్ష్యం న్యూ ఇయర్ వేడుకల్లో క్రైమ్ సాధ్యమైనంత వరకూ కట్టడి
- డిసెంబర్ 31వ తేదీ టార్గెట్
- గతంలో ఎన్నడూ లేనంతగా నగరంలో 100కుపైగా ప్రాంతాల్లో ఏకకాలంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
- అర్ధరాత్రి 1గంట తరువాత బార్ లు ఓపెన్ లో ఉంటే తస్మాత్ జాగ్రత్త

జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 30:

హైదరాబాద్ నగర వ్యాప్తంగా ఏడాదంతా ఒకెత్తైతే, డిసెంబర్ 31వ తేదీ రాత్రి పరిస్థితి పూర్తిగా విభిన్నం. హద్దులు దాటిన ఆకతాయిల వెకిలి చేష్టలు, డ్రగ్స్ మత్తు తలకెక్కి మృగాలుగా మారిన చేసే ఆగడాలు, పీకల దాకా తాగి , మద్యం మత్తులో రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే మందుబాబుల ఓవర్ యాక్షన్.. ఇలా ఆ రాత్రి నూతన సంవత్సర వేడుకలు ఓవైపు, అంతే స్టాయిలో ఎంతో మంది అమాయకుల జీవితాల్లో విషాన్ని నింపే చీకట్లు మరో వైపు. ఈ పరిస్థితి ప్రతీ ఏడాది సర్వసాధారణమైనప్పటికీ, సాధ్యమైనంత వరకూ ప్రమాదాలు జరగకుండా, క్రైమ్ అదుపు చేసేందుకు పోలీసులు పడే పాట్లు అన్నీ ఇన్నీ కావు. ఈసారి డిసెంబర్ 31వ తేదీ ఆకతాయిల ఆట కట్టించేందుకు ఆపరేషన్ చబూతర్ పేరుతో రంగంలోకి దిగారు హైదరాబాద్ పోలీసులు..హైదరాబాద్ నగరంలో ఈ ఏడాది పోలీసులు వినూత్నంగా చేపట్టిన ఆపరేషన్ చబూతర్ అనేది న్యూ ఇయర్ వేడుకల పేరుతో జరిగే ఆగడాలను, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను, నిబంధనలను ఉల్లంఘించి , అమాయకుల ప్రాణాలను తీసే సరదాలను అడ్డుకోవడం.

2 లో

*హైదరాబాద్ మహా నగరాన్ని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డులుగా పునర్ వ్యవస్థీకరించుకున్నాం. ఈ నేపథ్యంలో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీలో పౌరసేవలకు పునరంకితమవుతూ... పరిపాలనా యంత్రాంగానికి స్పష్టమైన దిశానిర్దేశం చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. నగరాన్ని స్వచ్ఛంగా ఉంచడంలో అతి సంక్లిష్టమైన సమస్య చెత్త నిర్వహణ. ఈ విషయంలో అలసత్వం వద్దు. జోనల్ కమిషనర్లు దీనికి బాధ్యత తీసుకోవాలి. ప్రతి రోజు క్షేత్ర స్థాయిలో పర్యటించాల్సిందే..*



# జోనల్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి


ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్‌ను మొత్తంగా ప్రక్షాళన చేయాలన్న ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా వచ్చే ఐదేళ్లకు అవసరమైన కార్యాచరణ రూపొందించుకోవాలని హైదరాబాద్ నగర జోనల్ కమిషనర్లను ఆదేశించారు.

జయభేరి, హైదరాబాద్ :

నగరాన్ని వివిధ జోన్లుగా పునర్వ్యవస్థీకరించిన నేపథ్యంలో కొత్తగా నియమితులైన జోనల్ కమిషనర్లతో ముఖ్యమంత్రి ఇంటిగ్రెటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్లకు దిశానిర్దేశం చేశారు. "రాష్ట్రం మొత్తం ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసుకోవాలనే తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసుకున్నాం. హైదరాబాద్ నగర పరిపాలన పట్టాలెక్కించాలన్నది ప్రభుత్వ ఆలోచన. ప్రధానంగా నగరంలో చెత్త నిర్వహణ అత్యంత సంక్లిష్టమైన సమస్య. ఈ సమస్యపై జోనల్ కమిషనర్లు తమ పరిధిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. చెత్త నిర్వహణతో పాటు జోన్ల వారీగా ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత జోనల్ కమిషనర్లదే. జోనల్ కమిషనర్లు ప్రతీ రోజు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాల్సిందే. నగరంలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. దశల వారీగా ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలి. చెరువులు, నాలాలు, చెత్త డంపింగ్ ఏరియాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షించాలి. చెరువులు, నాలాలను ఆక్రమణల నుంచి నగరాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపైన ఉంది. నెలకు మూడు రోజులు శానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి. రోడ్లపై ఎక్కడా చెత్త కనిపించడానికి వీల్లేదు. అలాగే రోడ్లపై గుంతలు కనిపించొద్దు. ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవాలి. ప్రతీ పది రోజులకోసారి గార్బేజ్ క్లియరెన్స్ డ్రైవ్ నిర్వహించాలి. ఎక్కడ సమస్య తలెత్తినా

...మిగతాది 2 లో

## కొత్త జిల్లాల ఏర్పాటుపై ప్రభుత్వం తుది నోటిఫికేషన్



2 లో

- ఈ మార్పుల ద్వారా జిల్లా పరిపాలన, రెవెన్యూ కార్యకలాపాలు మరింత సమర్ధవంతంగా నిర్వహించడానికి అవకాశం

జయభేరి, అమరావతి, డిసెంబరు 30 :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటుపై తుది నోటిఫికేషన్‌ను ఇవాళ(మంగళవారం) విడుదల చేసింది. ఏపీలో కొత్తగా మార్కాపురం, పోలవరం జిల్లాలను ఏర్పాటు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటు చేసినట్లు, మార్కాపురం కేంద్రంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసినట్లు నోటిఫికేషన్‌లో పేర్కొంది.

## శాంతి భద్రతలు అదుపులోనే..

- వార్షిక నివేదిక విడుదల చేసిన డీజీపీ

జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 30:

తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం నాడు 2025 వార్షిక నివేదికను డీజీపీ విడుదల చేశారు.



2 లో



2 లో

## ఆశ్రయం ఇస్తే.. అంతం చేశారు

- సుజాత చెల్లెలు సువర్ణలత పోలీసులకు ఫిర్యాదు
- అప్పనపల్లి వద్ద గోదావరి నదిలో తేలుతున్న సుజాత మృతదేహాన్ని స్వాధీనం

జయభేరి, ఉప్పల్, డిసెంబర్ 30 :

హైదరాబాద్ నాచారంలో సంచలనం సృష్టించిన వృద్ధురాలి హత్య ఉదంతాన్ని పోలీసులు ఛేదించారు. బంగారం కోసం ఇంటి యజమానిని ఓ అద్దెకున్న వ్యక్తి కిరాతకంగా చంపేసి, మృతదేహాన్ని వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న గోదావరి నదిలో పడేసిన వైనం వెలుగులోకి వచ్చింది. పక్కా ప్లాన్‌తో జరిగిన ఈ హత్య కేసులో నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు.. చివరకు బాధితురాలి మృతదేహాన్ని

▶▶ మొదటిపేజీ తరువాయి

## జోనల్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

పరిష్కరించేందుకు టోల్ ఫ్రీ నంబర్‌కు వచ్చే ఫిర్యాదులపై వీలయినంత తొందరగా స్పందించాలి. దోమల నివారణ, అంటువ్యాధులు ప్రభలకుండా చర్యలు చేపట్టాలి. కోర్‌అర్బన్ ఏరియాలో డీజిల్ బస్సులు, ఆటోల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలు తీసుకురావాలని నిర్ణయించాం. నగరంలో కాలుష్య నియంత్రణకు అవసరమైన పూర్తిస్థాయి ప్రక్షాళన తీసుకుంటున్నాం. ప్రజలకు ముఖ్యంగా జనన మరణ ధ్రువీకరణ, ట్రేడ్ లైసెన్సులు, ఇతర ధ్రువ పత్రాల జారీ విషయంలో ఎలాంటి లోటుపాట్లు జరక్కుండా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి. ఆన్‌లైన్ సేవల ద్వారా ప్రజలకు పారదర్శక సేవలు అందించాలి.
కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, అపార్ట్‌మెంట్ అసోసియేషన్‌లతో అనుసంధానం ఉండేలా కమ్యూనికేషన్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలి. గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్ గవర్నెన్స్‌కు మారాలి. నాలాల పూడిక తీత పనులు జనవరి నుంచి మొదలు పెట్టాలి. నగరంలో వీధి దీపాలు సరిపడా ఉండేలా చూసుకోవాలి. కోర్ అర్బన్ ఏరియాలో ఆయా విభాగాల అధికారులను సమన్వయం చేసే బాధ్యత స్పెషల్ సీఎస్ చూసుకుంటారు. అందరూ కలిసి పనిచేస్తేనే నగర భవిష్యత్తు బాగుంటుంది..” అని దిశానిర్దేశం చేశారు.

## ప్రభుత్వం తుది నోటిఫికేషన్

ఇక రాష్ట్రంలో 5 కొత్త రెవెన్యూ డివిజన్లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపింది. దీనివల్ల రాష్ట్రంలోని రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దుల్లో మార్పులు జరిగాయి. కొత్త జిల్లాల ఏర్పాటుతో ఏపీలో మొత్తం జిల్లాల సంఖ్య 28కి పెరిగింది. ఈ మార్పులు బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. మార్పుల్లో నందిగామ మండలాన్ని పలాస రెవెన్యూ డివిజన్ నుంచి టెక్కలి డివిజన్‌కు మార్చింది. సామర్లకోట మండలాన్ని కాకినాడ డివిజన్ నుంచి పెద్దపురం డివిజన్‌కు మారుస్తూ ఏపీ సర్కార్ కీలక మార్పులు చేసింది. అలాగే, పాడేరు కేంద్రంగా అల్లూరి సీతారామరాజు జిల్లా రీస్ట్రక్చర్ చేయడం, పెనుగొండను వాసవీ పెనుగొండుగా మార్చడం వంటి మార్పులు కూడా నోటిఫికేషన్‌లో కూటమి సర్కార్ చేర్చింది.
అనకాపల్లి జిల్లాలో అడ్డరోడ్డు జంక్షన్‌తో రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేయడం, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మండలాలను మార్చడం ద్వారా స్థానిక పరిపాలన మరింత సులభతరం అవుతుందని కూటమి ప్రభుత్వం భావించింది. ఈ మార్పుల ద్వారా జిల్లా పరిపాలన, రెవెన్యూ కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి అవకాశం ఉంటుందని ప్రభుత్వం అనుకుంటుంది. ఈ నిర్ణయం గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు సమగ్ర సేవలందించడానికి తీసుకున్నట్లు ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. కొత్త జిల్లాల ఏర్పాటుతో పౌరసేవల చేరిక వేగవంతం అవుతుందని... రెవెన్యూ డివిజన్ల మార్పులు, చేర్పులు స్థానిక అధికారుల ప్రవర్తనను మరింత సమర్థవంతంగా చేస్తాయని భావిస్తోంది. తుది నోటిఫికేషన్ ప్రకారం, రేపటి నుంచి కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దుల మార్పులు అధికారికంగా అమల్లోకి రానున్నాయి. ప్రజలు, స్థానిక సంస్థలు, అధికారులు అన్ని విధాలుగా ఈ మార్పులకు అనుగుణంగా తమ కార్యక్రమాలను సర్దుబాటు చేసుకోవాల్సి ఉంది. ఈ కొత్త ఏర్పాట్లు ఏపీలో పరిపాలనలో మరింత సమర్థత, ప్రజల చేరికలో సౌలభ్యం, స్థానిక అభివృద్ధికి దోహదపడతాయని అభిప్రాయపడుతుంది. ఏపీలో కొత్త జిల్లాల ఏర్పాటుతో ప్రజలకు సమగ్ర సేవలు, వేగవంతమైన పరిపాలన, వనరుల సమర్థవంతమైన వినియోగం అందించగలిగే అవకాశాలు పెరుగుతాయని ఏపీ సర్కార్ అనుకుంటుంది.

## ఆశ్రయం ఇస్తే.. అంతం చేశారు

ఆంధ్రప్రదేశ్‌లోని కోనసీమ జిల్లాలో గుర్తించారు. వివరాల్లోకి వెళితే.. మల్లాపూర్ బాబానగర్‌లో నివసించే సూరెడ్డి సుజాత (65) అనే వృద్ధురాలు తన భర్త, కుమారులు మరణించడంతో ఒంటరిగా జీవిస్తున్నారు. డ్రైవర్ పని కోసం ఏపీ నుంచి హైదరాబాద్ వచ్చిన అంజిబాబు అనే వ్యక్తి రెండు నెలల క్రితం ఆమె ఇంట్లోనే అద్దెకు చేరాడు. సుజాత ఒంటరిగా ఉండటం, ఆమె వద్ద బంగారం ఉండటాన్ని గమనించిన అంజిబాబు.. ఎలాగైనా వాటిని కాజేయాలని పథకం వేశాడు. ఈ నెల 19న రాత్రి ఆమెను దారుణంగా హత్య చేసి.. ఒంటిపై ఉన్న 11 తులాల బంగారు ఆభరణాలను దోచుకున్నాడు. ఎవరికీ అనుమానం రాకుండా మృతదేహాన్ని ఇంట్లోనే ఉంచి బయట తాళం వేసి పారిపోయాడు.హత్య చేసిన అనంతరం అంజిబాబు తన సొంతూరు కోనసీమ జిల్లాకు వెళ్లి తన స్నేహితులు యువరాజు, దుర్గారావులకు విషయం చెప్పాడు. ఈ ముగ్గురూ కలిసి ఒక కారును అద్దెకు తీసుకుని 20న మల్లాపూర్‌కు తిరిగి వచ్చారు. ఇంట్లో ఉన్న సుజాత మృతదేహాన్ని కారులో ఎక్కించుకుని సుమారు 500 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోనసీమ జిల్లా కృష్ణలంకకు తరలించారు.
అక్కడ అర్ధరాత్రి సమయంలో ఎవరూ చూడకుండా మృతదేహాన్ని వైనతేయ గోదావరి నదిలో విసిరేశారు. మొయినాబాద్‌లో ఉంటున్న సుజాత చెల్లెలు సువర్ణలత ఈ నెల 24న సోదరి ఇంటికి రాగా.. తాళం వేసి ఉండటం, సుజాత కనిపించకపోవడంతో ఆందోళన చెంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. నాచారం సీఐ ధనుంజయ నేతృత్వంలో దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. అద్దెకు ఉంటున్న అంజిబాబు కూడా కనిపించకపోవడంతో అతడిపై నిఘా పెట్టారు. అతడిని పట్టుకుని తమదైన శైలిలో విచారించగా అసలు నిజం ఒప్పుకున్నాడు. నిందితుడు ఇచ్చిన సమాచారంతో పోలీసులు ఏపీకి వెళ్లి మామిడికుదురు సమీపంలోని అప్పనపల్లి వద్ద గోదావరి నదిలో తేలుతున్న సుజాత మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.

## ఆపరేషన్ చబూతర్!

ఈ ఆపరేషన్ చబూతర్ లక్ష్యం న్యూ ఇయర్ వేడుకల్లో క్రైమ్ సాధ్యమైనంత వరకూ కట్టడి చేయడం. ఒక్కమాటలో చెప్పాలంటే మీ వేడుకలు, ఇతర కుటుంబంలో విషాదాన్ని నింపకుండా చట్టపరిధిలో అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడమే ఈ ఆపరేషన్ చబూతర్ లక్ష్యం. డిసెంబర్ 31వ తేదీ టార్గెట్ గా వారం రోజుల ముందు నుంచే హైదరాబాద్ నగర వ్యాప్తంగా ఆపరేషన్ చబూతర్ ను షురూ చేశారు పోలీసులు. అస్సలు కథ మరి కొద్ది గంటల్లో ప్రారంభం కానుంది. 31వ తేదీన సరదాల పేరుతో గీత దాటొద్దంటూ ముందు నుంచే నగర ప్రజలను అప్రమత్తం చేసారు పోలీసు ఉన్నతాధికారులు. గతంలో ఎన్నడూ లేనంతగా ఈ ఏడాది ఏకంగా నగరంలో 100కుపైగా ప్రాంతాల్లో ఏకకాలంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిర్వహించబోతున్నారు.
ఆరోజు రాత్రి నుంచి మరుసటి రోజు తెల్లవారుజామున 3గంటల వరకూ నాన్ స్టాప్ గా నగరవ్యాప్తంగా 126 ప్రత్యేక బృందాలతో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగనున్నాయి. ఈ తనిఖీలలో మద్యం సేవించి పట్టుబడితే ఈసారి ఏకంగా 6 నెలలు జైలు జీవితం , డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడంతో పాటు న్యూ ఇయర్ బంపర్ ఆఫర్ గా 10వేలు ఫైన్ వేయడం తప్పదంటున్నారు. ఇలా నగరంలో తప్పతాగి ప్రాణాలు తీసే వాహనదారులకు డిసెంబర్ 31వ తేది చుక్కలు చూపించనున్నారు పోలీసులు. న్యూయర్ రోజు ఫ్యామిలితో ఉంటారా లేక తప్పతాగి వాహనం నడిపి జైల్లో ఉంటారా మీరే తేల్చుకోండంటూ , మందుబాబుకు ఓపెన్ చాలెంజ్ విసిరారు. అంటే డ్రగ్స్ , డ్రగ్స్ ఉంటేనే పార్టీలో మజా అనేంతలా హైదరాబాద్ లో డ్రగ్స్ కల్చర్ పెరిగిపోయింది.
అందులో న్యూ ఇయర్ పార్టీలంటే చెప్పక్కర్లేదు. ఈ నేపథ్యంలో డ్రగ్స్ సరఫరా ముఠాలపై ప్రత్యేక నిఘా పెట్టారు. టెలిగ్రామ్, వాట్సాప్ లలో కోవర్టు గ్రూపులలో డీల్స్ ఫిక్స్ చేస్తున్న ముఠాలను టార్గెట్ చేశారు. మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్న కేటుగాళ్లలోను జల్లెడ పట్టేందుకు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఈగల్, టాస్క్ ఫోర్స్ టీమ్స్ ఎప్పటికప్పుడు మత్తుగాళ్లను ట్రాక్ చేసేందుకు పక్కా వ్యూహాలను సిద్ధం చేశారు. నగర సరిహద్దు ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మురం చేయడంతోపాటు గంజాయి సరఫరాను కట్టడి చేసేందుకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగనున్నాయి. ఇప్పటికే పబ్ లో పార్టీల పేరుతో మత్తు పదార్థాలు సరఫరా, అసాంఘిక కార్యకలాపాలు జరిగితే తాట తీస్తామంటూ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. అర్ధరాత్రి 1గంట తరువాత బార్ లు ఓపెన్ లో ఉంటే తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరిస్తున్నారు. ఇలా ఈ డిసెంబర్ 31వ తేది రాత్రి స్పెషల్ ఆపరేషన్ చబూతర్ పేరుతో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ, ఆకతాయిల బెండు తీసేందుకు సిద్ధమయ్యారు.

# కమ్యూనిస్టులు, కాంగ్రెస్ ల కయ్యాలు



బెంగళూరు శివారు ప్రాంతమైన యలహంకలో ఇటీవల జరిగిన ఇళ్ల కూల్చివేత ఘటన ఇప్పుడు రెండు రాష్ట్రాల మధ్య రాజకీయ చిచ్చును రేపింది. కర్నాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేరళ ముఖ్యమంత్రి, సీపీఎం సీనియర్ నేత పినరయి విజయన్ చేసిన ఘాటు వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో చర్చనీయాంశమయ్యాయి. ఒక పక్క ఇండియా కూటమిలో మిత్రపక్షాలుగా ఉన్నప్పటికీ, ఈ రెండు పార్టీల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు నెలకొన్నాయి. అసలు యలహంకలో ఏం జరిగింది? కేరళ సీఎం ఈ అంశాన్ని ఎందుకు హైలైట్ చేస్తున్నారు? ఇది కేవలం మానవతా దృక్పథంతో చేసిన వ్యాఖ్యలేనా లేక రాబోయే కేరళ ఎన్నికల కోసం వేస్తున్న రాజకీయ ఎత్తుగడా? అన్న కోణంలో అనేక ఊహాగానాలు సాగుతున్నాయి.బెంగళూరు నగర శివారులోని యలహంక పరిధిలో ఉన్న ఓ కాలనీలో దాదాపు 300 నుంచి 400 ఇళ్లను కర్నాటక అధికారులు ఈ నెల 20న నేలమట్టం చేశారు. ఇక్కడ నివసిస్తున్న వారిలో అత్యధికులు నిరుపేద ముస్లింలు. ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండానే, బుల్డోజర్లతో తమ ఇళ్లను కూల్చేశారని బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు. అయితే, ఆక్రమణల తొలగింపు పేరుతోనే ఈ చర్యలు తీసుకున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ, ఒకేసారి వందల ఇళ్లను కూల్చివేయడం, బాధితులకు ప్రత్యామ్నాయం చూపించకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. గతంలో ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ వంటి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బుల్డోజర్ న్యాయం పేరుతో జరిగిన కూల్చివేతలను కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. కానీ, ఇప్పుడు సొంత పాలనలో ఉన్న కర్నాటకలో అదే తరహా ఘటన జరగడం కాంగ్రెస్ కు ఇబ్బందికరంగా మారింది. ఈ ఘటనపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ వెంటనే స్పందించారు. కర్నాటక ప్రభుత్వం తీరును తప్పుబడుతూ, కాంగ్రెస్ పార్టీ కూడా సంఘ్ పరివార్ బాటలోనే నడుస్తోందని తీవ్ర విమర్శలు చేశారు. “ముస్లింల ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం బీజేపీ విధానం అయితే, కాంగ్రెస్ కూడా అదే సంస్కృతిని అనుసరిస్తోంది” అని ఆయన ఆరోపించారు. లౌకికవాదం గురించి మాట్లాడే కాంగ్రెస్, చేతల్లో మాత్రం హిందుత్వ ఎజెండాను అమలు చేస్తోందనేది పినరయి ప్రధాన ఆరోపణ.దీనికి కర్నాటక ప్రభుత్వం కూడా అంతే దీటుగా బదులిచ్చింది. కేరళ సీఎం తమ రాష్ట్ర వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దని, బాధితులకు తాము అండగా ఉంటామని, ఇళ్లు కట్టిస్తామని కర్నాటక మంత్రులు కౌంటర్ ఇచ్చారు.పినరయి విజయన్ వ్యాఖ్యలను కేవలం పొరుగు రాష్ట్రంలో జరిగిన అన్యాయంపై స్పందనగా మాత్రమే చూడలేమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. దీని వెనుక బలమైన రాజకీయ కారణాలు, రాబోయే కేరళ అసెంబ్లీ ఎన్నికల వ్యూహాలు దాగి ఉన్నాయని చెప్తున్నారు. జాతీయ స్థాయిలో ఇండియా కూటమిలో కాంగ్రెస్, సీపీఎం కలిసే ఉన్నా, కేరళలో మాత్రం ఈ రెండు పార్టీలే ప్రధాన ప్రత్యర్థులు. అక్కడ బీజేపీ ప్రభావం తక్కువ కాబట్టి, అధికారం ఎప్పుడూ ఎల్డీఎఫ్ (లెఫ్ట్) లేదా యూడీఎఫ్ (కాంగ్రెస్) చేతుల్లోనే మారుతుంటుంది. త్వరలో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ను దెబ్బకొట్టాలంటే, ఆ పార్టీని సాఫ్ట్ హిందుత్వ పార్టీగా ముద్ర వేయడం కమ్యూనిస్టులకు అవసరం. కేరళ రాజకీయాల్లో ముస్లిం ఓటు బ్యాంక్ చాలా కీలకం. సంప్రదాయబద్ధంగా ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ద్వారా ముస్లిం ఓట్లు కాంగ్రెస్ కూటమి వైపు ఉంటాయి. ఆ ఓటు బ్యాంకును చీల్చడమే పినరయి లక్ష్యం. కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల ఇళ్లు కూల్చేస్తోందని చెప్పడం ద్వారా, కేరళలోని ముస్లింలకు కాంగ్రెస్ ను నమ్మవద్దనే సంకేతాన్ని పంపాలని ఎల్డీఎఫ్ భావిస్తోంది. దేశవ్యాప్తంగా బీజేపీకి కాంగ్రెస్ సరైన ప్రత్యామ్నాయం కాదని, ఆ పార్టీ కూడా బీజేపీ సిద్ధాంతాలనే పరోక్షంగా అమలు చేస్తోందని చెప్పడం ద్వారా, కమ్యూనిస్టులు తమ భావజాలాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. యలహంక ఘటన వారికి ఒక అద్భుతమైన రాజకీయ ఆయుధంగా దొరికింది. ఈ పరిణామం జాతీయ స్థాయిలో ఇండియా కూటమిలోని డొల్లతనాన్ని కూడా బయటపెడుతోంది. ఢిల్లీలో చేతులు కలిపే నేతలు, రాష్ట్రాల స్థాయిలో మాత్రం ఒకరిపై ఒకరు కత్తులు దూసుకుంటున్నారు. వాయనాడ్ ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీకి సీపీఎం మద్దతు ఇవ్వకపోవడం, ఇప్పుడు పినరయి విమర్శలు.. ఇవన్నీ భవిష్యత్తులో కూటమి ఐక్యతపై సందేహాలను లేవనెత్తుతున్నాయి.మొత్తానికి, బెంగళూరులో జరిగిన ఒక స్థానిక పాలనాపరమైన తప్పిదం, పక్క రాష్ట్రమైన కేరళలో అతిపెద్ద రాజకీయ అస్త్రంగా మారింది. కర్నాటక ప్రభుత్వం బాధితులకు న్యాయం చేసి, ఇళ్లు కట్టిస్తామని నష్ట నివారణ చర్యలు చేపట్టినప్పటికీ, పినరయి విజయన్ లేవనెత్తిన కాంగ్రెస్, సంఘ్ పరివార్ ఒక్కటే అనే నినాదం కేరళ ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఇరకాటంలో పెట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయి. బుల్డోజర్ రాజకీయాలు కేవలం ఇళ్లను కూల్చడమే కాదు, రెండు మిత్రపక్షాల మధ్య సంబంధాలను కూడా కూల్చేస్తున్నాయి అనడంలో సందేహం లేదు.

## బంగ్లామాజీ ప్రధాని కన్నుమూత

జియా ఉర్ రెహమాన్ సైనిక అధికారులచే హత్యకు గురయ్యారు. ఆ తర్వాత ఖలీదా జియా జీవితం ఒక కొత్త మలుపు తీసుకుంది.భర్త హత్య తర్వాత ఖలీదా జియా క్రియాశీల రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. ఆమె 1984లో బీఎన్‌పీ అధ్యక్షురాలయ్యారు. ఆమె నాయకత్వంలో ప్రతిపక్షం 1991 ఎన్నికల్లో గెలిచి, ఖలీదా జియా బంగ్లాదేశ్ తొలి మహిళా ప్రధానమంత్రి అయ్యారు. ఆమె మూడుసార్లు ప్రధానిగా సేవలు అందించారు. ఆమె మొదటి పదవీకాలం మార్చి 1991 నుండి ఫిబ్రవరి 1996 వరకు, రెండవ పదవీకాలం ఫిబ్రవరి 1996 తర్వాత కొన్ని వారాల పాటు, మూడోసారి అక్టోబర్ 2001 నుండి అక్టోబర్ 2006 వరకు ప్రధానిగా సేవలు అందించారు. ఖలీదా జియా మొత్తం ఆస్తికి సంబంధించి బహిరంగంగా ఖచ్చితమైన సమాచారం అందుబాటులో లేదు. అయితే, 2018లో సమర్పించిన ఎన్నికల అఫిడవిట్ ప్రకారం ఆమె వార్షిక ఆదాయం సుమారు 1.52 కోట్ల బంగ్లాదేశీ టాకాగా నివేదించారు. దీనితో పాటు, ఇళ్లు, అపార్ట్‌మెంట్లు, దుకాణాల అద్దెల ద్వారా సంవత్సరానికి 67,31,314 టకా (49 లక్షలు) ఆదాయం వస్తుంది. షేర్లు, సేవింగ్స్ సర్టిఫికెట్లు, బ్యాంక్ డిపాజిట్ల నుండి 85,09,813 టాకా (62 లక్షల రూపాయలు) ఆదాయం వస్తుంది.ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం, ఖలీదా జియా వద్ద 50,300 టకా నగదు ఉంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లో 4,77,85,267 టకా (3 కోట్ల 51 లక్షలు) ఉన్నాయి. మాజీ ప్రధాని ఖలీదా జియా వద్ద ఉన్న కార్ల విలువ 48,65,000 టకా (35 లక్షల 81 వేల రూపాయలు). ఎలక్ట్రానిక్ వస్తువుల విలువ 5,00,000 టకా (3 లక్షల 68 వేలు) ఉన్నాయి.

## మోడీ ఆందోళన

లాంగ్ రేంజ్ డ్రోన్లతో విరుచుకుపడిందని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ ఆరోపించారు. దీనిని ఉగ్రవాద చర్యగా ఆయన అభివర్ణించారు. అయితే రష్యా వైమానిక రక్షణ వ్యవస్థలు వాటన్నింటినీ కూల్చివేశాయని, ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరగలేదని 'టాస్' వార్తా సంస్థ వెల్లడించింది. ఉక్రెయిన్ దాడికి రష్యా తగిన సమాధానం చెబుతుందని లావ్రోవ్ హెచ్చరించారు. రష్యాఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఆయన ఆదివారం పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడగా, ఫ్లోరిడాలోని తన నివాసంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో భేటీ అయ్యారు. ఈ చర్చలు చాలా సానుకూలంగా సాగాయని, యుద్ధం ముగింపు దశకు చాలా దగ్గరగా ఉందని ట్రంప్ వెల్లడించారు. ఇలాంటి కీలక సమయంలో దాడులు జరగడం అంతర్జాతీయంగా ఆందోళన రేకెత్తిస్తోంది.



# శాంతి భద్రతలు అదుపులోనే..

✍ జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 30:

తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం నాడు 2025 వార్షిక నివేదికను డీజీపీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది పండుగల బందోబస్తు పటిష్టంగా చేశామన్నారు. ఫ్యూచర్ సిటీలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ విజయవంతంగా భద్రతాపరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. మిస్ వరల్డ్ ఈవెంట్ కూడా దిగ్విజయంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరుపుకున్నామని చెప్పారు. గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు విడతలు కూడా శాంతి భద్రతలు కాపీ ఎలక్షన్స్ అన్ని నిష్పక్షపాతంగా జరిగేలా కాపాడామని డీజీపీ అన్నారు.

### మహిళా పోలీసులు భేష్..

తెలంగాణలో 509 మంది నక్సల్స్ లొంగిపోయారని.. వారిలో 481 మంది ఛత్తీస్‌గఢ్, 21 మంది తెలంగాణ, ఒకరు మహారాష్ట్ర, ఒకరు ఏపీ నక్సల్స్ ఉన్నారన్నారు. నాలుగు నేషనల్ లోక్ అదాలత్, 1 స్పెషల్ అదాలత్ నిర్వహించమన్నారు. 7 లక్షల కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించామని చెప్పారు. పోలీస్ శాఖను హైకోర్టు అభినందించిందని వెల్లడించారు. మూడు అంతర్జాతీయ ఈవెంట్స్ సక్సస్ ఫుల్‌గా నిర్వహించుకున్నామని తెలిపారు. తెలంగాణలో మహిళా పోలీసుల అధికారులు బాగా పనిచేస్తున్నారని కొనియాడారు. సీఐడీ చీఫ్, ఏసీబీ డీజీ చారు సిన్హా , తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్తా, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్గా షికా గోయల్, ఎస్ఐబీ ఐజీ సుమతి ఉన్నారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్లో క్యూఆర్ కోడ్ పెట్టడం జరిగిందని, ఫీడ్ బ్యాక్ కోసం ఈ ఏడాది ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

### మొదటి స్థానంలో తెలంగాణ..

ట్రావెల్ సేఫ్ పేరుతో సీఐడీ నూతన యాప్ తీసుకొచ్చిందని.. మహిళలు, జర్నీ చేసే వారికి ఈ యాప్ చాలా ఉపయోగపడుతుందని సూచించారు. టూరిస్ట్ పోలీసులను ఈ ఏడాది లాంచ్ చేశామన్నారు. 80 మంది నియమించి.. టూరిస్ట్ ప్లేస్‌లో పోలీసులు ఎలా పని చేయాలనే దానిపై ట్రైనింగ్ ఇచ్చామని తెలిపారు. డ్రగ్స్ కట్టడి కోసం ఈ ఏడాది ఈగల్ టీమ్‌ను సీఎం రేవంత్ రెడ్డి లాంచ్ చేశారన్నారు. ఈ ఏడాది 1.20 లక్షల సెల్ ఫోన్లు ట్రేస్ చేయడంలో దేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో దేశంలో తెలంగాణ రెండో స్థానంలో ఉందని వెల్లడించారు.

### సైబర్ నేరాలు తగ్గాయ్..

దేశంలో 41 శాతం సైబర్ నేరాలు పెరిగితే.. తెలంగాణలో 3 శాతం సైబర్ నేరాలు తగ్గాయన్నారు. తెలంగాణలో గత ఏడాదితో పోలిస్తే 2.33% క్రైమ్ రేట్ తగ్గిందని వివరించారు. ఈ ఏడాది 2.28 లక్షలు కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో 4 కేసులో మరణ శిక్షలు ఖరారు అయ్యాయని.. 216 కేసుల్లో 320 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పండిందని తెలిపారు. ఫోక్సో కేసుల్లో 144 కేసుల్లో 154 మందికి శిక్షలు ఖరారు అయ్యాయని.. అందులో ముగ్గురికి మరణ శిక్ష, 48 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పడ్డాయని డీజీపీ పేర్కొన్నారు.

### రూ.173 కోట్ల డ్రగ్స్ సీజ్..

తెలంగాణలో డ్రగ్స్ కేసులు భారీగా పెరిగాయని అన్నారు. గత ఏడాదితో పోలిస్తే 30 శాతం డ్రగ్స్ కేసులు పెరిగినట్లు చెప్పారు. వేరే రాష్ట్రాల్లో ఉన్న నిందితులను ఈగల్ టీమ్ పట్టుకొస్తోందన్నారు. ఈగల్ టీమ్ ఈ ఏడాది రూ.173 కోట్ల డ్రగ్స్ సీజ్ చేసిందని అన్నారు. నమ్మక ద్రోహం కేసులు తెలంగాణలో 23 శాతం పెరిగాయన్నారు. ఐపీసీ సెక్షన్ కింద కేసులు 7.83 % పెరిగాయని.. అలాగే మహిళలపై దాడులు కేసులు 2.90 % పెరిగాయని అన్నారు. 248 మంది మహిళల హత్యలకు గురైయ్యారని తెలిపారు. రేప్ కేసులు 13% తగ్గిందని, కిడ్నాప్‌లు 10% , వేధింపులు కేసులు 9% తగ్గాయని అన్నారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఈ ఏడాది 23% రికవరీ చేసిందని... రూ. 246 కోట్లు రికవరీ అయినట్లు తెలిపారు. 25,500 మంది బాధితులకు రూ.159 కోట్లు రీ ఫండ్ చేసినట్లు తెలిపారు.

### సీఐడీ విచారణలో నయీమ్ కేసు..

ప్రైవేటు సంస్థల్లో మహిళల కోసం కమిటీలు ఏర్పాటు చేశామని.. పోష్ యాక్ట్‌ను తీసుకొచ్చామన్నారు.
తెలంగాణలో ఈ ఏడాది ఫిల్మ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయబోతున్నామని.. ఇందులో 18 నుంచి 35 ఏళ్ళు లోపు ఉన్న వారు హాజరవుతారని తెలిపారు. టీజీ ఆర్టీసీ డ్రైవర్లను ఈ ఏడాది పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ద్వారా పరీక్ష నిర్వహించామన్నారు. నయీమ్ కేసు సీఐడీ విచారణలో ఉందన్నారు. నయీమ్ కేసులో సీజ్ అయిన ల్యాండ్స్, చాలా మంది అమ్మాలని ప్రయత్నం చేశారని తెలిపారు. నయీమ్ లాండ్స్‌పై హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని చెప్పారు. ఆ ల్యాండ్ ఎవరూ కొనవద్దని, అమ్మవద్దని ఆదేశాలు ఉన్నట్లు డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు..

# యాదాద్రి క్షేత్రం భక్తజనులతో మారుమ్రోగింది

- నమోఃనారసింహ యాదగిరిగుట్టలో వైభవంగా ముక్కోటి వైకుంఠ దర్శనం
- శ్రీలక్ష్మీ నరసింహుడిని ఉత్తర ద్వారంలో దర్శించి తరించిన భక్తకోటి
- దర్శించుకున్న శాసనమండలి చైర్మన్ గుత్తా,రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**జయభేరి, యాదగిరిగుట్ట, డిసెంబర్ 30:**



తెలంగాణ ప్రసిద్ధి క్షేత్రం, స్వయం భూ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన నమోఃనారసింహ అంటూ యాదాద్రి క్షేత్రం భక్తజనులతో మారుమ్రోగింది. సాక్షాత్తు శ్రీమహావిష్ణువు ముక్కోటి దేవతలకు దర్శనమిచ్చే పర్వదినంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రంలో స్వామి వారి ఉత్తర ద్వారం ద్వారా వైకుంఠ దర్శనంతో భక్తులకు దర్శనమిచ్చాడు. మంగళవారం ముక్కోటి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని తెల్లవారుజామున 2 గంటలకే ఆలయాన్ని తెరిచి సుప్రభావత సేవను,బాలభోగం,తిరుప్పావై పూజలను నిర్వహించి శ్రీలక్ష్మీ నరసింహస్వామిని గరుడవాహనంపై వైకుంఠ నాథుడిగా అలంకరించారు. బ్రహ్మ ముహూర్తం గుర్తించిన ఉదయం 5 గంటల 30 నిమిషాలకు ఆలయ ఉత్తర ద్వారం నుండి శ్రీస్వామి వారు భక్తకోటికి దర్శనమిచ్చారు. వైకుంఠ ధారుడిగా శ్రీ లక్ష్మీ నరసింహుడిని దర్శించుకున్న భక్తులు నమోః శ్రీలక్ష్మీనారసింహ గోవింద నామస్మరణ చేస్తూ స్వామివారిని దర్శించుకొని పులకించారు. ఉత్తర ద్వారం గుండా గంట సేపు భక్తులకు స్వామి వారిని దర్శనం కల్పించగా ఆలయ ప్రధానార్చకులు కాదూరి వెంకటాచార్యులు, ఉపప్రధానార్చకులు,అర్చక బృందం,వేద పండితులు శ్రీనివాసశర్మ,శ్రీవత్స్యశర్మ, అర్చకులు స్వామివారి ఉత్సవంలో శాస్త్రోక్తంగా మంత్రోచ్చరణ చేసి ఉత్తర ద్వార దర్శనం విశిష్టతను భక్తకోటికి తెలియజేశారు. అనంతరం గరుడవాహనంపై భక్తకోటికి దర్శనమిచ్చిన శ్రీనారసింహుడి సేవను ఆలయ తిరువీధులలో మేళతాళాల మధ్య మంత్రోచ్చరణలతో అత్యంత వైభవంగా ఊరేగించారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని స్థానికులతో పాటు తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తజనులు తరలివచ్చారు. తెల్లవారుజామున 4 గంటల నుంచే స్వామివారి దర్శనం కోసం భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. స్వామివారి వైకుంఠ దర్శనం అనంతరం భక్తజనులకు ఉత్తర ద్వారం నుండి దర్శనం కల్పించారు. యాదగిరిగుట్ట ఆలయ ఈవో వెంకట్రావు,చైర్మన్ బి.నర్సింహ్మామూర్తి, డిప్యూటీ ఈవో,ఏఈవోలు, పలు శాఖల అధికారులు వైకుంఠ దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించగా ఎస్పీఎఫ్ సిబ్బంది భద్రతా చర్యలు నిర్వహించారు.



### శ్రీనారసింహుడి సేవలో..

వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని వైకుంఠ దర్శనంలో పలువురు ప్రముఖులు పాల్గొని దర్శించుకున్నారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి,తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ,ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు,భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి,ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న,రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్, రాష్ట్ర చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు,పీఎస్ టు సీఎం శ్రీనివాసరాజు, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, డీసీపీ ఆకాంక్ష్ యాదవ్‌తో పాటు పలువురు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు,పలు పార్టీల నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వైకుంఠ దర్శనంలో పాల్గొన్న మండలి చైర్మన్, మంత్రులకు, పలుశాఖల అధికారులకు ఆలయ అర్చకులు స్వాగతం పలుకగా స్వయంభూ శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయగా,అర్చకులు వేదాశీర్వచనం చేశారు. యాదగిరిగుట్ట ఆలయ ఈవో వెంకట్రావు ప్రముఖులకు స్వామి వారి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి మెమెంటోతో పాటు లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

# క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి వారిని భారీ సంఖ్యలో దర్శించుకున్న భక్తులు

**జయభేరి, మేడ్చల్ :**



వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం తెల్లవారుజామునుంచే శ్రీశ్రీశ్రీ క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక అలంకరణ, పూజా కార్యక్రమాలను నిర్వహించామని ఆలయ పండితులు తెలిపారు. ఎల్లంపేట మున్సిపాలిటీ ఘనపూర్ గుట్టపైన ఉన్నటువంటి క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు వైకుంఠ ఏకాదశి పర్వదినాన భారీ సంఖ్యలో పోటెత్తి ఉత్తర ద్వారం నుండి భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. పలువురు భక్తులు స్వామి వారికి మొక్కలు చెల్లించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను చేసినట్లు ఆలయ సిబ్బంది తెలిపారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదలను ఆలయ పండితులు అందజేశారు. వచ్చే జనవరి నెలలో సంక్రాంతి మరసటి రోజు కనుమ దినాన జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాలకు జిల్లా నలుమూలల నుండి భారీ సంఖ్యలో భక్తులు తరిగిరావాలని ఆలయ ఈవో బాకరాజు దివాకర్ కోరారు. కార్యక్రమంలో పండితులు వెంకన్న, గణపతి, శివశర్మ పాల్గొన్నారు.



# నారసింహుడి అవతారంలో భక్తుడు

- వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో అలకరిస్తున్న వంగపల్లికి చెందిన జెట్ట సురేష్

**జయభేరి, యాదగిరిగుట్ట, డిసెంబర్ 30:**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో నారసింహుడి అవతారంలో ఓ భక్తుడు అలకరిస్తున్నాడు. యాదగిరిగుట్ట మండల పరిధిలోని వంగపల్లి గ్రామానికి చెందిన భక్తుడు జెట్ట సురేష్ వైకుంఠ ఏకాదశి సందర్భంగా నారసింహుడి వేషధారణలో భక్తులనుఆకట్టుకుంటున్నాడు. అంతేకాకుండా స్వాతీ నక్షత్రం సందర్భంగా ప్రతి నెల భక్తులతో కలిసి గిరిప్రదక్షిణలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుంటున్నాడు. నారసింహుడి వేషధారణలో ఉన్న సురేష్ భక్తులు, స్థానికులు ఎగబడి సెల్ఫీలు తీసుకుంటున్నారు. ఈ విధంగానైనా నారసింహుడికి,భక్తులకు సేవ చేసుకునే అదృష్టం వచ్చిందని, నారసింహుడి అనుగ్రహం ఉంటే త్వరలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఐదు రూపాల్లో భక్తులకు కనువిందు చేస్తానని సురేష్ తెలిపారు. త్వరలో జరగబోయే స్వామివారి బ్రహ్మోత్సవాల్లో కూడా నారసింహుడి వేషధారణలో భక్తులకు అలకరిస్తానని తెలిపారు.

# పైడ్ ఆఫ్ తెలంగాణ

- స్పోర్ట్స్ ఏరోబిక్స్ ఫిట్నెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పథకాల పంట
- బంగారు పథకాలు సాధించిన చిన్నారులు
- తెలంగాణ రాష్ట్రానికే గర్వ కారణంగా నిలిచిన చిన్నారులు

**జయభేరి, హైదరాబాద్:**



స్పోర్ట్స్ ఏరోబిక్స్ ఫిట్‌నెస్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ 3వ జాతీయ స్పోర్ట్స్ ఏరోబిక్స్ ఫిట్‌నెస్ ఛాంపియన్ ట్రోఫీలో 1వ మరియు 2వ టైటిల్ గెలుచుకొని ఛాంపియన్‌షిప్ ట్రోఫీని సాధించింది. ఈ పోటీ 2025 డిసెంబర్ 27 నుండి 29 వరకు తమిళనాడు రాష్ట్రం, సేలం నగరంలో జరిగింది. తెలంగాణ రాష్ట్రం నుండి 70 మంది విద్యార్థులు నేషనల్స్‌లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించి అన్ని పతకాలను సాధించారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు.. దత్తాత్రేయకు ధన్యవాదాలు తెలియజేశారు. (ఆల్ ఇండియా స్పోర్ట్స్ ఏరోబిక్స్ ఫిట్‌నెస్ అసోసియేషన్) జనరల్ సెక్రటరీ & పోటీ ఇన్‌చార్జ్ కి టీమ్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. మొహమ్మద్ ఇస్మాయిల్ షరీఫ్ (ప్రెసిడెంట్ HDSAFA) డేవిడ్ లారెన్స్ (అడ్వైజర్ HDSAFA) చార్ల్స్ (మన కమ్యూనిటీ సభ్యులు) కోచ్‌లు సుబ్బా రాయుడు, హనుమాన్ నాయక్, రవి, జి.బి. ప్రసాద్, సబన్నా నర్సప్ప పూజారి, రాజా సింగ్. జనరల్ సెక్రటరీ స్పోర్ట్స్ ఏరోబిక్స్ ఫిట్‌నెస్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ..

10 సంవత్సరాలలోపు అమ్మాయిల సింగిల్ లో బంగారు పథకం అనఘ శ్రద్ధా కునం, వెండి పథకం వైష్ణవి తివారి, ఎం. పూజితా శ్రుతి, కాంస్యం పథకం సభా ఫాతిమా, నస్రా తక్రీమ్, ఉమైజా ఫాతిమా.

12 సంవత్సరాలలోపు బాలురు సింగిల్ లో వెండి పథకం జి. శశాంక్, ఎస్. వినీత్, మొహిద్, కాంస్యం పథకం ఎస్. సుమిత్, ఎ. హర్షిత్ సింఘ మిట్సెథి, షేక్ అఫ్ఫాన్.

12 సంవత్సరాలలోపు అమ్మాయిల సింగిల్ లో బంగారు పథకం ధాన్వి జోషి, వెండి పథకం జైనా జైన్, కె. మాన్విత, కాంస్యం పథకం జి. హర్షిత, అలినా తక్రీమ్.

14 సంవత్సరాలలోపు అమ్మాయిల సింగిల్ లో బంగారు పథకం జె. ధాత్రి రెడ్డి, ఎస్. సోనాక్షి, వెండి పథకం రితికా కుమావత్, జి. దిక్షిత, జి. వందనా, కాంస్యం పథకం జోయా నబీరా, జోయా ఖాతూన్.

14 సంవత్సరాలలోపు అమ్మాయిల డబుల్ లో బంగారు పథకం ఎం. సునిధి చంద్ర, ఆర్. కనీష్కా.

16 సంవత్సరాలలోపు అమ్మాయిల సింగిల్ లో వెండి పథకం నుహా ఆయేషా, ఈషా పెన్మెట్సా, కాంస్యం పథకం జి. జాహ్నవి, పి. శ్రీవిద్య.

16 సంవత్సరాలలోపు బాలురు సింగిల్ లో వెండి పథకం క్రోధ్ వీర్, కాంస్యం పథకం రూపవత్ సంతోష్, మొహమ్మద్ ముస్తఫా పాషా.

18 సంవత్సరాలలోపు బాలురు డబుల్ లో బంగారు పథకం ఓం సింగ్, శ్రీనివాస్ ఎస్.పీ.,

22 సంవత్సరాలలోపు బాలురు సింగిల్ లో బంగారు పథకం అక్షయ్ సింగ్.

22 సంవత్సరాలలోపు బాలురు టీమ్ ఈవెంట్ (4 సభ్యులు) లో బంగారు పథకం నిశాంత్ రెడ్డి, ప్రేం శర్మ, ధరణ్ ప్రసాద్, ఎ. ఆశిష్.

24 సంవత్సరాల లోపు అమ్మాయిల ట్రియో లో బంగారు పథకం ఆస్మా, రక్షితా సింగ్, జోయ్.

24 సంవత్సరాల పైబడిన అమ్మాయిల సింగిల్ లో కాంస్యం పథకం రూపవత్ కమల ఇలా అనేక బంగారు కాస్యం పథకాలు సాధించిన చిన్నారులు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు.

# సెంట్రింగ్ కార్మికుల మధ్య ఘర్షణ

- ఒకరికి తీవ్ర గాయాలు

**జయభేరి, కూకట్ పల్లి :**

హానర్ హోమ్స్లో హత్యకు యత్నం జరిగింది. మంగళవారం తెల్లవారుజామున సెంట్రింగ్ కార్మికుల మధ్య జరిగిన భారీ ఘర్షణ చోటు చేసుకుంది. మద్యం మత్తులో మనోజ్ జ్యోతి, అబ్దుల్ మొహిద్ల మధ్య వివాదం ముదిరి హత్యాయత్నానికి దారితీసినట్లు సమాచారం. తీవ్ర గాయాలైన మనోజ్ జ్యోతిని గాంధీ ఆసుపత్రికి తరలించారు. కూకట్ పల్లి పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# పెద్ద కందుకూరు గ్రామ అభివృద్ధి అదుర్స్

- గ్రామ సందర్శనలో కర్ణాటక అధికారులు


**జయభేరి, యాదగిరిగుట్ట, డిసెంబర్ 30:**

యాదగిరిగుట్ట మండలంలోని పెద్ద కందుకూరు గ్రామంలో ఎంజిఎస్ఆర్ ఈజీఎస్ కింద చేపట్టిన పనులు బాగున్నాయని కర్ణాటక రాష్ట్రం చెందిన అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలంలోని పెద్ద కందుకూర్ గ్రామపంచాయతీ వద్ద ఎంజీఎస్ఆర్ఎస్ కార్యక్రమం అమలులో భాగముగా చేపట్టినటువంటి అభివృద్ధి పనులను శిక్షణ పొందుతున్న కర్ణాటక రాష్ట్రం నుండి వచ్చినటువంటి ఎంజీఎస్ఆర్ఎస్ అధికారులు పెద్ద కందుకూరు గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఎంపిడివో నవీన్ కుమార్, ఎంపిఓ చంద్రశేఖర్,పెద్ద కందుకూరు గ్రామ సర్పంచ్ గుండ్లపల్లి మంగమ్మ వెంకటేశ్ గౌడ్, ఉప సర్పంచ్ సీసా వేంకటేష్, గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు, ఎన్ఆర్ డి కోర్స్ డైరెక్టర్ డా.అనురాధ, డా.సురేష్ బాబు, ఈసీ రాజశేఖర్, ఏపిఓ లింగపల్లి నర్సయ్య, ఏపిఎం వెంకటేశం, టిఏసిహెచ్ వెంకటనారాయణ, భవాని, వెంకటేశం, మేట్ మంజా, గ్రామపంచాయతీ కార్యదర్శి తిరుమల చారి,కారోబార్ పాల్గొన్నారు.



# యాదగిరీశుడి ఆలయంలో నూతన సేవలు

- వైకుంఠ ఏకాదశి సందర్భంగా తోమాల సేవ,తులాభారం సేవలు ప్రారంభం



**జయభేరి, యాదగిరిగుట్ట, డిసెంబర్ 30:**

పంచ నారసింహ క్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో నూతన సేవలు ప్రారంభమయ్యాయి. వైదిక కమిటీ నిర్ణయంతో వైకుంఠ ఏకాదశి సందర్భంగా తోమాల సేవ,తులాభారం సేవలను మంగళవారం ప్రారంభించారు. ఆలయంలో ఉదయం తోమాల సేవను తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. తోమాల సేవ ద్వారా స్వామివారికి పుష్పాలంకరణను విశేషంగా నిర్వహించొచ్చని అధికారులు తెలిపారు. అనంతరం తులాభారం సేవను ఆలయ అర్చకులు ప్రారంభించగా భక్తులకు నుంచి మంచి స్పందన వచ్చినట్లు అధికారులు తెలిపారు. తొలి రోజే తులాభారం సేవ ద్వారా రూ.35,380 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. వైకుంఠ ఏకాదశి పవిత్రమైన రోజు ఆలయంలో నూతన సేవల ప్రారంభం ఆలయ చరిత్రలో ఒక ముఖ్య ఘట్టంగా నిలిచిందని యాదగిరిగుట్ట ఆలయ ఈవో వెంకట్రావు తెలిపారు. భవిష్యత్‌లో భక్తుల సౌకర్యార్థం మరిన్ని సేవలను ప్రవేశపెట్టే దిశగా కృషి చేస్తామని తెలిపారు.

# రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన పరవాడ బాలుకొన్నత పాఠశాల విద్యార్థులు




**జయభేరి, పరవాడ:**

విజయవాడలో సోమవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి వృత్తినైపుణ్య పోటీల్లో పరవాడ బాలుకొన్నత పాఠశాల విద్యార్థునులు బ్యూటీ అండ్ వెల్నెస్ విభాగంలో ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచారు. 26 జిల్లాల నుంచి పది ట్రేడ్ ల్లో 260 ప్రాజెక్టులు పాల్గొనగా బ్యూటీ అండ్ వెల్నెస్ ట్రేడ్ లో పరవాడ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రథమ బహుమతిగా 25 వేల రూపాయలు నగదు, షీల్డ్ ను సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి శ్రీనివాసరావు చేతులు మీదగా విద్యార్థునులు సిహెచ్ లాస్య, ఎన్ లీలా మాధురి, ఎన్ దీక్షిత, ఎస్ రుచిత అందజేస్తూ ఒకేషనల్ ట్రైనర్ కోమాండూరి జ్యోతిర్మయిలకు అందించారు. రాష్ట్రస్థాయిలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గొల్ల రాజేశ్వరి ఇంచార్జ్ నాగలక్ష్మి ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

# రోడ్డు ప్రమాదంలో యువతి మృతి

**జయభేరి, సంగారెడ్డి :**

పటాన్ చెరు జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని యువతి నిఖిత (27) మృతి చెందింది. పటాన్ చెరు ఎస్బిఐ బ్యాంక్ వద్ద ఘటన జరిగింది. మృతురాలు ఉద్యోగం నిమిత్తం పటాన్ చెరు మండలం నందిగామ నుండి అమీర్పేట్ కు స్కూటీ పై వెళ్లే సమయంలో ఘటన చోటు చేసుకుంది. నిఖిత అమీర్పేట లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో ల్యాబ్ టెక్నీషియన్ గా పని చేస్తుంది.




# ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభను విజయవంతం చేద్దాం

- అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ కొండమల్లేపల్లి శాఖ ఆధ్వర్యంలో 44వ రాష్ట్ర మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించినారు

**జయభేరి, కొండమల్లేపల్లి :**

ఏబీవీపీ కొండమల్లేపల్లి నగర కార్యదర్శి పర్వతం దినేష్ మాట్లాడుతూ నిరంతర ఉద్యమాలతో విద్యార్థుల సమస్యలపై గళమెత్తుతున్న ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అని అన్నారు.జనవరి 3,4,5 తేదీలలో శంషాబాద్ లో రాష్ట్ర మహాసభలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ మహాసభల్లో దాదాపు 800మంది విద్యార్థి నాయకులు, ప్రొఫెసర్లు, ప్రముఖులు, రాష్ట్ర నలుమూలల నుంచి విద్యార్థి నాయకులు హాజరవుతారని తెలిపారు. విద్యారంగ సమస్యలపైన, విద్యా రంగస్థితి, రాష్ట్ర సమస్యలు, పర్యావరణ పరిరక్షణ, డ్రగ్స్ మహమ్మారి నిర్మూలన తదితర అంశాలపై తీర్మాణాలు చేయనున్నట్లు ప్రకటించారు. జిల్లాలోని విద్యార్థి నాయకులు మహాసభలకు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నల్గొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్, నగర జాయింట్ సెక్రెటరీ చరణ్, అమితేష్, సాయి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ పట్టి ప్రాంతంలో నాటు సారాయి, బెల్లం అమ్మకాలపై విస్తృత తనిఖీలు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ స్టేషన్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం నూతన సంవత్సరం, డిసెంబర్ 31 దృష్టిలో ఉంచుకొని అంతర్ రాష్ట్ర సరిహద్దులలో కృష్ణపట్టి ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ ఎన్ఫోర్స్మెంట్ టీం, టాస్కోర్స్ టీం, నరసరావుపేట టీం, మాచర్ల స్టేషన్ టీంలతో నల్గొండ జిల్లాలో దేవరకొండ స్టేషన్ టీం, టాస్కోర్స్ టీం, ఎన్ఫోర్స్మెంట్ టీం అన్ని బృందాలు కలిసి చందంపేట మండలంలోని కృష్ణపట్టే ప్రాంతంలో నాటు సారాయి, బెల్లం అమ్మకాలపై విస్తృత తనిఖీలు చేసినారు ఇట్టి దాడుల్లో 200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయడం జరిగింది నాటు సారాయి పై,బెల్లం రవాణా అమ్మకాలపై నిరంతరం నిఘా ఉంటుందని ఈ టీములన్ని నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఉంటాయని తెలిపారు ఎట్టి పరిస్థితుల్లో కూడా నాటు సారాయి తయారీ, నల్ల బెల్లం రవాణా అమ్మకాలపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు .ఏదైనా సమాచారం ఉంటే సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలుపగలరని తెలిపారు.



# రాష్ట్రస్థాయికి ఎంపికైన వీరారెడ్డిపల్లి విద్యార్థులు



**జయభేరి, తుర్కపల్లి, డిసెంబర్ 30 :**

యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయిలో జరిగిన గణితం టాలెంట్ టెస్టులో తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు కొంతం మనోజ్ ప్రథమ స్థానం, ధోనికల లిఖిత్ కుమార్ తృతీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండారి సత్యం, గైడ్ టీచర్ షేక్ బికం సాహెబ్ ఉపాధ్యాయులు గీత, శ్రీనివాస్, జరీనా భానుబేగం, కచ్చిగళ్ళ మల్లయ్య, వసంత, సిహెచ్ విజయ్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు. పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు.

# మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన సర్పంచ్



**జయభేరి, తుర్కపల్లి, డిసెంబర్ 30:**

తుర్కపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఐకెపి ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ సోమల వెంకటేశం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కసిర బోయిన కవిత, నాజీర్, ఐకెపి ఎపిఎం రమణ, సీసీలు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# ఏమీ దొరికారు రా..!

- ఈ అడవి మనదిరా.. వన్యప్రాణి సంరక్షణ మనదిరా..
- తాట తెగుద్ది.. జైలే మీకు దిక్కు
- హైదరాబాదులో జింకమాంస విక్రయాలు..!
- పెబ్బేరు ప్రాంతం నుంచి హైదరాబాదుకు తీసుకువచ్చి..!
- అప్పుడు ఇప్పుడు కూడానా..?
- 15 కిలోల జింక మాంసం తో పాటు ఇతరత్రావి స్వాధీనం
- ఎస్ఓటి పోలీసుల దాడిలో వెలుగు చూసిన వైనం



**జయభేరి, రంగారెడ్డి :**

రంగారెడ్డి జిల్లా అత్తాపూర్ లో జింక మాంసం విక్రయం కలకలం రేపింది. సులేమాన్ నగర్ లో జింక మాంసం అమ్ముతున్న మహ్మద్ ఇర్ఫానుద్దీన్ ను రాజేంద్ర నగర్ SOT పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

అతని దగ్గర నుంచి 15 కిలోల జింక మాంసం, జింక తోలు, తలతో పాటు 3 వేల 500 నగదు స్వాధీనం చేసుకున్నారు. నల్లమల అటవీ ప్రాంతంలో వేటాడి.. వనపర్తి జిల్లా పెబ్బేరు నుంచి హైదరాబాద్ కు జింకలను తీసుకువచ్చి, స్థానికంగా వధించి కిలో 800 రూపాయల చొప్పున నిందితుడు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. రాజేంద్ర నగర్ SOT పోలీసులు నిందితుడిని అత్తాపూర్ పోలీసులకు అప్పగించారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

## అప్పుడు కూడా.. అదుపులోకి..

సెప్టెంబర్, 2025లో కూడా హైదరాబాద్ లో జింక మాంసం పట్టుబడడం కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. టోలిచౌకిలో 10 కిలోల జింక మాంసాన్ని తరలిస్తున్న ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసు వివరాలను సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ చంద్రమోహన్ వెల్లడించారు. టోలిచౌకి సబ్జా కాలనీకి చెందిన డాక్టర్ మహ్మద్ సలీమ్ మూస (47), బజార్ ఘాట్ నాంపల్లికి చెందిన మహ్మద్ ఇక్బాల్ కలిసి జహీరాబాద్ ఫారెస్ట్ ఏరియా నుంచి జింక మాంసం తీసుకొచ్చారు. డాక్టర్ సలీమ్ నివాసం ఉంటున్న అపార్ట్మెంట్ నుంచి ఈ మాంసాన్ని సెప్టెంబర్ 13 రాత్రి తన ఫ్రెండ్ ఇంట్లో పార్టీ చేసుకోవడానికి తీసుకెళ్తుండగా.. పోలీసులకు సమాచారం అందింది. టోలిచౌకి ఇన్స్పెక్టర్ రమేశ్ నాయక్ ఆధ్వర్యంలో పోలీసులు.. నిందితులను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 10 కిలోల జింక మాంసం, మూడు జింక కొమ్ములతో పాటు లైసెన్స్ ఉన్న ఐదు రైఫిల్స్, బొలెరో వాహనాన్ని సీజ్ చేశారు. వన్యప్రాణి రక్షణ చట్టం, 1972 చట్టం కింద నిందితులపై కేసు నమోదుచేసి ఫారెస్టు అధికారులకు అప్పగించారు.



# దేవరకొండ RTC డిపో మేనేజర్ గా విజయకుమారి

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ RTC డిపో మేనేజర్ గా విజయకుమారి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన రమేష్ బాబు బదిలీ పై బండ్లగూడ కు వెళ్లారు. ఆయన స్థానం లో దిల్సుఖ్నగర్ డిపో లో అసిస్టెంట్ మేనేజర్ గా విజయకుమారి పదోన్నతి పై దేవరకొండ డిపో మేనేజర్ గా వచ్చారు. డిపో అధికారులు, సిబ్బంది ఆమెకి స్వాగతం పలికారు.

# కాటన్ మిల్లు ముందు పత్తి రైతుల ధర్నా



**జయభేరి, డిండి :**

డిండి మండలం ఎర్రగుంటపల్లి తిరుమల కాటన్ మిల్లు లో సిసిఐ అధికారులు పత్తి కొనుగోలు విషయంలో దళారుల దగ్గర కమిషన్ తీసుకొని పత్తి కొనుగోలు చేస్తున్నారు రైతుల దగ్గర మాత్రం పత్తి కొనడం జరగడం లేదు దళారుల దగ్గర కమిషన్లకు అలవాటు పడి రైతుల దగ్గర మాత్రం కమీషన్లు రావని రైతుల బండ్లని పక్కకు పెట్టి దళారుల దగ్గర పత్తి కొంటున్నారు అని పత్తి రైతులు రోడ్డు మీదికొచ్చి ధర్నా నిర్వహించినారు. ఎర్రగుంటపల్లి గ్రామ సర్పంచ్ మల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ఇది కరెక్టు పద్ధతి కాదు రైతుల దగ్గర పత్తి కాటన్ మిల్లు వారు పత్తిని కొనుగోలు చేయాలని బయ్యర్లకు సూచించినారు. మళ్లీ ఇది పురరావృత్వం కావద్దని సూచించారు.

# సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం




- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**జయభేరి, వరంగల్ :**

సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలు ప్రశాంతవంతమైన వాతవరణంలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోనేందుకు పలుసూచనలు చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం ప్రకటన విడుదల చేసారు.


డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్, టాస్కోర్స్, క్రైమ్, షీ టీమ్తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారు. ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు అర్ధ రాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాల్సి వుంటుందని, ఈ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసే సంస్కృతిక కార్యక్రమాలకు నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవడంతో పాటు, వేడుకలు నిర్వహించుకునే ప్రాంతంలో ఎలాంటి అశ్లీల నృత్యాలకు అనుమతి లేదని అలాగే కార్యక్రమాల నిర్వహణ ప్రదేశంలో తప్పనిసరిగా సిసి కెమెరాల ఏర్పాటు చేయడంతో పాటు సెక్యూరీటీ సిబ్బంది ఎర్పాటు చేసుకోవాల్సి వుంటుందని ఈ వేడుకలు జరిగే సమయంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలతో పాటు పరిసర ప్రాంతాల్లోని ఇండ్లవారికి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని, వేడుకల్లో ఎలాంటి మత్తు పదార్థాల వినియోగించడం లాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ప్రధానంగా ఈ వేడుకల వేళ యువకలు మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో పోలీసులకు చిక్కితే జరిమానతో పాటు జైలు శిక్ష విధించబడుతుందని, అలాగే వేగంగా వాహనాలు నడపడం, రోడ్లుపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురిచేసే వ్యవహరిస్తే సదరు వాహనదారులకు చట్టపరమైన తిప్పలు తప్పవని, రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు రాకుండా ట్రాఫిక్ సిబ్బందితో పాటు స్థానిక పోలీసుల అధ్వర్యంలో ట్రై సిటితో పాటు, గ్రామీణ ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు నిర్వహించబడుతాయని అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోబడుతుందని పై అంక్షలను ఎవరైన అతిక్రమించినా, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కల్సి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.



# గ్రామ సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టిన సర్పంచ్

**జయభేరి, తుర్కపల్లి, డిసెంబర్ 30:**

తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో సమస్యల పరిష్కారానికి సర్పంచ్ బొత్త రాములు సోమవారం శ్రీకారం చుట్టారు. గ్రామంలోని పారిశుధ్య వ్యవస్థ పై ప్రత్యేక దృష్టి దృష్టి సారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుమ్మడి బాలరాజు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి తొలిచుక్క నవీన్, గ్రామస్తులు పాల్గొన్నారు.




# నూతన డిప్యూటీ కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ సర్కిల్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ సుదాంష్ ని జిహెచ్ఎంసి గుండ్లపోచంపల్లి డివిజన్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుండ్లపోచంపల్లి మాజీ సర్పంచ్ బండారి నరేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సాకరబోయిన మల్లేష్ ముదిరాజ్, మండల ప్రెసిడెంట్ రమణారెడ్డి, గువ్వ రవి, మాజీ కౌన్సిలర్ సుధాకర్, ఫిలిప్స్, వినోద్ గౌడ్, కిషన్, రవితేజ, తలారి వెంకటేష్, ఎర్ర విజయరావ్ తదితరులు పాల్గొన్నారు.



# మళ్లీ ఊపందుకున్న ప్రభాస్ డేటింగ్ రూమర్స్..

పాన్ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం 'ది రాజా సాబ్' విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ప్రమోషన్లు జోరుగా సాగుతున్నాయి. మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్ విడుదలై మంచి స్పందన తెచ్చుకోగా, ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నటి రిద్ధి కుమార్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. స్టేజీపై మాట్లాడుతూ 'ది రాజా సాబ్' ఒక సంపూర్ణ ఎంటర్‌టైనర్ అని, ప్రభాస్‌ను ఆయన సహజ స్వభావంతో, స్వీట్‌హార్ట్‌లా చూపించినందుకు దర్శకుడు మారుతికి ధన్యవాదాలు తెలిపారు. ప్రభాస్‌లోని అన్ని కోణాలను బయటకు తీసుకురావడంలో మారుతి అద్భుతంగా పనిచేశారని ఆమె ప్రశంసించారు. అనంతరం ప్రభాస్‌కు కృతజ్ఞతలు చెబుతూ, తాను ఈ ఈవెంట్‌కు కట్టుకున్న తెల్ల చీరను ప్రభాస్ గిఫ్ట్‌గా ఇచ్చాడని, ప్రత్యేకంగా ఈ రోజు కోసం మూడేళ్లుగా దాచుకున్నానని చెప్పడం మరింత చర్చకు దారితీసింది. అంతేకాదు, ప్రభాస్ తన జీవితంలో ఉన్నందుకు ఎంతో కృతజ్ఞతగా భావిస్తున్నానని రిద్ధి పేర్కొనడం అభిమానులను ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ వ్యాఖ్యలతో నెటిజన్లు ఇద్దరి మధ్య ఏదైనా ప్రత్యేక బంధం ఉందా అనే అనుమానాలు వ్యక్తం చేస్తూ, డేటింగ్ చేస్తున్నారా అంటూ సోషల్ మీడియాలో ప్రశ్నలు సంధిస్తున్నారు. కొందరు ఇది పూర్తిగా ప్రమోషనల్ స్టంట్ కావచ్చని అభిప్రాయపడుతుండగా, మరికొందరు గతంలో కూడా ప్రభాస్‌కు అనుష్క శెట్టి, కృతి సనన్‌లతో ఇలాంటి లింక్ వార్తలు వచ్చిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. అయితే అప్పట్లో అవన్నీ నిరాధారమైన పుకార్లేనని సంబంధిత హీరోయిన్లు ఖండించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం రిద్ధి కుమార్ వ్యాఖ్యలు వైరల్‌గా మారడంతో 'ది రాజా సాబ్' సినిమాకు మరింత పబ్లిసిటీ లభిస్తోందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.జనవరి 9న విడుదల కానున్న ఈ సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

# సురేందర్ రెడ్డి సినిమాకు గ్రీన్‌సిగ్నల్




ఈ సంక్రాంతికి 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'తో కొత్త ఏడాదికి శ్రీకారం చుట్టబోతున్నారు రవితేజ. మరి రవితేజను డైరెక్ట్ చేసే నెక్స్ డైరెక్టర్ ఎవరు? అనే విషయంలో ఫిల్మ్ వర్గాల్లో ఇప్పటికే చర్చ మొదలైంది. డైరెక్టర్ సురేందర్‌రెడ్డి పేరు గత కొన్ని రోజులుగా బలంగానే వినిపిస్తున్నది. తాజా సమాచారం ప్రకారం సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో రవితేజ సినిమా దాదాపు ఖరారైనట్టు తెలిసింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మించబోతున్నారట. రవితేజ, సురేందర్‌రెడ్డి కాంబినేషన్‌లో వచ్చిన బ్లాక్‌బస్టర్ 'కిక్' చిత్రానికి కథను అందించిన వక్కంతం వంశీ ఈ సినిమాక్కూడా కథను అందించారట. ఇటీవలే రవితేజ, నిర్మాత టీజీ విశ్వప్రసాద్ కథను విని గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేశారట. పీపుల్ మీడియా ఫ్యాక్టరీలో ఇప్పటివరకూ మూడు సినిమాల్లో నటించారు రవితేజ. వాటిలో 'ధమాకా' వందకోట్ల విజయాన్ని సాధించగా, తర్వాత వచ్చిన ఈగల్, మిస్టర్ బచ్చన్ సినిమాలు నిరాశపరిచాయి. ప్రస్తుతం వినిపిస్తున్న వార్త నిజమైతే.. రవితేజ హీరోగా పీపుల్ మీడియా నిర్మించే నాలుగో సినిమా ఇదే అవుతుంది. వచ్చే ఏడాది ద్వితీయార్థంలో సినిమా మొదలవుతుందని తెలిసింది.



# తారా-వీర్ మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం..

బాలీవుడ్‌లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారిన తారా సుతారియా – వీర్ పహారియా ప్రేమాయణం మరోసారి సోషల్ మీడియా సెంటర్ స్టేజ్‌కి వచ్చింది. గత కొన్ని నెలలుగా ఈ జంటకు సంబంధించిన పబ్లిక్ అప్పియరెన్సులు, విదేశీ విహారయాత్రల ఫోటోలు వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా ముంబైలో జరిగిన ఓ మ్యూజిక్ కచేరీ సందర్భంగా జరిగిన ఘటన ఈ జంట మధ్య వివాదాలు ఉన్నాయన్న ఊహాగానాలకు దారి తీసింది. ప్రముఖ పాప్ సింగర్ ఏపీ థిల్లాన్ ముంబైలో నిర్వహించిన కచేరీలో వేదికపై తారా సుతారియాతో కలిసి డ్యాన్స్ చేశాడు. ఈ సందర్భంగా ఏపీ థిల్లాన్ అకస్మాత్తుగా తారా చెంపపై ముద్దు పెట్టుకున్నట్లు చూపించే ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అదే వీడియోలో వేదిక దిగువన ఉన్న వీర్ పహారియా ముఖంలో అసంతృప్తి స్పష్టంగా కనిపించిందంటూ నెటిజన్లు విశ్లేషణలు మొదలుపెట్టారు. ఏపీ థిల్లాన్ నా ఫేవరెట్ ఆర్టిస్ట్. ముంబైలో అది ఒక అద్భుతమైన రాత్రి. మా పాటపై చూపిన ప్రేమకు ధన్యవాదాలు. తప్పుడు కథనాలు నమ్మొద్దు. పీఆర్ ప్రచారాలు మమ్మల్ని కదిలించవు. చివరికి ప్రేమ ఎల్లప్పుడూ గెలుస్తుంది." అని తారా స్పష్టం చేశారు.




# అతను తాగి వచ్చి పిచ్చికొట్టుడు కొట్టేవాడు..

ఢీ షో ద్వారా మంచి క్రేజ్ తెచ్చుకున్న అతి తక్కువ మందిలో నైనిక ఒకరు. ఈ అమ్మడు తన డాన్స్ తో పాటు అందంతోనూ ఆకట్టుకుంది. సోషల్ మీడియాలో పాపులర్ అయ్యింది.. అలాగే టీవీ షోలతో క్రేజ్ సొంతం చేసుకుంది. ఆ క్రేజ్ తోనే బిగ్ బాస్ లో ఛాన్స్ అందుకుంది ఈ అమ్మడు. బిగ్ బాస్ ఈ ముద్దుగుమ్మ ఉన్నది కొన్ని వారాలే కానీ తన ఆటతో ఆకట్టుకుంది నైనిక.. ఇక బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత ఈ చిన్నది పలు ఇంటర్వ్యూలో పాల్గొంది. ఈ క్రమంలోనే ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ షాకింగ్ కామెంట్స్ చేసింది. నైనిక తన తండ్రి గురించి షాకింగ్ విషయం పంచుకుంది. ఆ కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఓ ఇంటర్వ్యూలో నైనిక మాట్లాడుతూ.. తన తల్లికి సెలూన్ వ్యాపారం ఉందని తెలిపింది. తన తండ్రి దూరమైన తర్వాత తల్లి తనకు మంచి జీవితాన్నిస్తానని, ఇల్లు కడతానని మాట ఇచ్చిందని నైనిక చెప్పుకొచ్చింది. ఒడిశాలో సొంతంగా మూడు నుంచి నాలుగు అంతస్తుల భవనాన్ని కట్టామని, దాని నుండి అద్దె వచ్చేదని తెలిపింది. అయితే, నైనికకు హైదరాబాద్‌లో సినీ రంగంలో అవకాశాలు వస్తున్న నేపథ్యంలో, ఆమె ఒంటరిగా అక్కడ ఉండటం సరికాదని భావించిన తల్లి, ఆ ఆస్తిని అమ్మి, ఆ డబ్బుతో హైదరాబాద్‌లో ఒక స్టూడియో స్థాయిలో సెలూన్‌ను ప్రారంభించారని నైనిక చెప్పింది. తన తండ్రి గురించి మాట్లాడుతూ, ఆయన దురుసుగా ప్రవర్తించేవారని, మద్యం అలవాటు ఉందని, కొట్టేవాడని నైనిక తెలిపింది.

నైనికకు ఐదేళ్ల వయసున్నప్పుడే ఆమె తల్లిదండ్రులు విడిపోయారని తెలిపింది. ఆ తర్వాత తండ్రితో ఎప్పుడూ సంబంధాలు లేవని, ఆయన ప్రేమ ఎలా ఉంటుందో తనకు తెలియదని ఆమె చెప్పుకొచ్చింది. తన 13వ ఏట తండ్రి తిరిగి వచ్చినా, ఆయన ప్రవర్తనలో మార్పు రాలేదని, మళ్లీ మద్యం తాగి తల్లిని పిచ్చి పిచ్చిగా కొట్టడం మొదలుపెట్టడంతో, ఇంట్లో ఆయన ఉండకూడదని తనే గట్టిగా చెప్పానని తెలిపింది. ఆ తర్వాత ఆయన తమ జీవితం నుండి పూర్తిగా దూరమయ్యారని, అప్పటి నుండి ఆయన అవసరం తమకు రాలేదని నైనిక స్పష్టం చేసింది. ఇంట్లో ఒక పెద్ద దిక్కు ఉండాలని చాలా మంది అంటారని, అయితే తమ జీవితం ఒక అద్భుతంలా సాగిందని నైనిక చెప్పింది. తన మామయ్య (తల్లి సోదరుడు) వారికి అన్ని విధాలా అండగా ఉన్నారని, ఆయన ఒక సోదరుడిలా తల్లికి, మామయ్యలా తనకు సహాయపడ్డారని తెలిపింది. తాను ఆడిషన్స్‌కు వెళ్లినప్పుడు కూడా తన తల్లి తోడుగా ఉండేవారని, పురుషుల అండ లేకుండానే తాము ఇంత దూరం వచ్చామని నైనిక చెప్పుకొచ్చింది. సినిమా చూసినప్పుడు గానీ, ఇతరుల తండ్రులను చూసినప్పుడు గానీ, తనకు తండ్రి ఉంటే బాగుండు అని ఎప్పుడూ అనిపించదని, ఎందుకంటే తండ్రి ప్రేమ ఎలా ఉంటుందో తనకు తెలియదని తెలిపింది నైనిక. అయితే, సినీ పరిశ్రమలో రాత్రిపూట ప్రయాణాలు లేదా కొత్త వ్యక్తులను కలిసినప్పుడు ఒక తండ్రి అండ, భద్రత లేని లోటు కనిపిస్తుందని, ఆ భద్రత ఉంటే ఎవరినైనా ఎదుర్కోగలమని నైనిక చెప్పుకొచ్చింది.

# అదిరిపోద్దీ సంక్రాంతి..



'ఆర్ యూ రెడీ' అంటూ పబ్ సాంగ్‌తో అదరగొట్టేందుకు సిద్ధమయ్యారు అగ్ర హీరోలు చిరంజీవి, వెంకటేష్. 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా కోసం తెరకెక్కించిన ఈ మెగావిక్టరీ మాస్‌సాంగ్‌ను మంగళవారం గుంటూరులో విడుదల చేశారు.

'ఆర్ యూ రెడీ' అంటూ పబ్ సాంగ్‌తో అదరగొట్టేందుకు సిద్ధమయ్యారు అగ్ర హీరోలు చిరంజీవి, వెంకటేష్. 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా కోసం తెరకెక్కించిన ఈ మెగావిక్టరీ మాస్‌సాంగ్‌ను మంగళవారం గుంటూరులో విడుదల చేశారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ప్రచార కార్యక్రమాల జోరు పెంచారు. తాజాగా విడుదల చేసిన ఈ పాటలో చిరువెంకీ కాంబో తమదైన స్టైల్, గ్రేస్‌తో అభిమానుల్ని ఆకట్టుకున్నారు.

ఈ సూపర్‌స్టార్స్ ఇద్దరూ సిగ్నేచర్ డ్యాన్స్ మూమెంట్స్‌తో అదరగొట్టారు. భీమ్స్ సిసిరోలియో స్వరపరచిన ఈ గీతాన్ని కాసర్ల శ్యామ్ రచించారు. 'ఏంటి బాసూ సంగతీ..అదిరిపోద్దీ సంక్రాంతీ, ఏంటి వెంకీ సంగతీ..ఇరగతీద్దాం సంక్రాంతి' వంటి హుషారైన చరణాలతో ఈ పాట ఆద్యంతం జోష్ నింపింది. ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, ప్రొడక్షన్ డిజైనర్: ఎ.ఎస్.ప్రకాష్, నిర్మాతలు: సాహు గారపాటి, సుస్మిత కొణిదెల, రచనదర్శకత్వం: అనిల్ రావిపూడి.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**